


# అసలు - నకిలీ

రచన : శ్రీ బెలగాం భీమేశ్వరరావు, ఎం.ఎ.

వేంకటేశ్ డ్యూటీకి అప్పుడే బయలు దేరుతున్నాడు. వీధి గుమ్మం దాటాడో లేదో ఒక వ్యక్తి పరుగులాంటి నడకతో తనను సమీపించి "బాబూ! తమరి దర్శనార్థమే వచ్చాను. కాస్సేపు మీతో మాట్లాడే భాగ్యం కల్పిస్తారా!" అని దీనంగా అడిగాడు. ఆ వ్యక్తి పేరు విశ్వం!

వెంకటేశ్ ఏ కళనున్నాడో ఏమో 'సరే' అన్నాడు. ఇద్దరూ మళ్ళా యింటి గుమ్మం ఎక్కేరు. విశ్వంని బల్లమీద కూర్చోమని సంజ్ఞ చేసి తాను చేతులున్న కుర్చీపై చతికిలపడ్డాడు వేంకటేశ్. ఒకింతసేపు విశ్వంని ఎగాదిగా చూసి, "ఇప్పుడు చెప్పు!" అని అన్నాడు ఎర్రటోపీని తలమీద సర్దుకొంటూ.

విశ్వం క్షణంలో గుటకమ్రింగి, "సార్! అర్జంట్‌గా నాకు డబ్బు అవసరమొచ్చింది. మీరు ఆపదల్లో వున్నవారిని ఆదుకొంటారని విన్నాను. వడ్డీ ఎంత రేటయినా కానీయండి. హామీకీ వస్తువుకూడ తెచ్చాను. మా అబ్బాయి ఉద్యోగి కావడానికి మంచి అవకాశం వచ్చింది, ఖర్చు చేస్తేగాని మా వరకు ఆ ఉద్యోగం రాదు. ఉద్యోగం లభిస్తేగాని మా కుటుంబం కష్టాలు మరి గట్టెక్కవ్" అని లోపల బాడీలో భద్రంగా దాచి వుంచిన బంగారు గొలుసు బయటకు తీసి వేంకటేశ్ చేతిలో పెట్టేడు.

వేంకటేశ్ గొలుసు బరువును వూహించుకొంటూ "ఇంతకూ మన దేవూరు గుతూ!" అని అడిగాడు.

"అయ్యో...నా మతిమండ! ఊరు పేరు చెప్పకుండానే నా సోది వినిపించేను. మా వూరు రావాడ, అక్కడ ప్రాజెక్టులో పనిచేస్తున్నాను, నాపేరు బడబడల విశ్వనాథం. తమరి గురించి మా సహ ఉద్యోగి సింహాచలం చెప్పేడు. అందుకే మీ దగ్గరికి తెల్లారికల్లా బయలు దేరి వచ్చేశాను."

సింహాచలం అంటే నాకు గుర్తు వచ్చింది, చింతపండు పంపిస్తానన్నాడు. ఇంకా పంపలేదు. ఒకసారి గుర్తు చేద్దూ.

అవునండీ! మొన్ననే ఆ విషయం నాతో చెప్పేడు. రెండు మూడు రోజులలో తెస్తానని చెప్పమన్నాడు మీతో.

"ఆఁ అలాగా! వట్టి బద్ధకస్తుడు! మరొకసారి కదుపు, ఇంకాను... అరియర్స్ ఏవో అందుతాయన్నాడు. అవి అందగానే అసలులో కొంత జమకట్టమను. మళ్ళీనెల తిరుపతి వెళ్ళాలనుకొంటున్నాం మేం"

చిత్తం, అలాగే మరి నా కొయిర గురించి తమరు సెలవివ్వలేదు!

ఎంత సర్దాలో చెప్పు! వేలయితే సర్దగలను అంటూ గొలుసు మెరుపును పరిశీలించ సాగేడు.


వెంటనే విశ్వం, అది పసిడి బంగారం బాబూ మీరు సందేహించనవసరం లేదు. మీరు ఏ షరాబు దగ్గరకైనా తీసుకు వెళ్ళి గీటు పెట్టించుకోండి అప్పుడే నాకు డబ్బిద్దురు గాని... అని అన్నాడు.

బాబూ పదిహేను వందలు సర్దండి. ఆ ఆఫీసర్ రెండు వేలు దక్షిణ అడిగాడు. ఒకరు అయిదు వందలు సర్దుబాటు చేస్తానని నాకు మాట యిచ్చారు. మీరిచ్చే పదిహేను వందను దానికి కలిపి ఆఫీసర్ వారికి సమర్పించుకొంటాను. లేకపోతే మాత్రం మా అబ్బాయి ఈ జన్మలో ఉద్యోగస్థుడవ్వడు. మీకు పుణ్యం కట్టుకోవాలి మాకింత అన్నం పెట్టేటట్టు వుంటుంది. బహుకుటుంబీకుడను? దీనంగా బ్రతిమిలాడ సాగేడు విశ్వం.

వేంకటేశం వెంటనే మాటేమీ లేక పోయాడు. అతని మనస్సులో ఎన్నో అనుమానాలు. రావడంతో తన ఖాతాదారుల గురించి వివరాలు అడిగాడు విశ్వం. సవ్యంగానే వాళ్ళ వివరాలన్నీ చెప్పాడు, వేంకటేశం మనస్సు కుదుట పడింది అప్పుడు!

సాయంత్రం కనబడు డబ్బియడానికి ప్రయత్నించగలను గోల్డ్ చైన్ను విశ్వం చేతిలో పెట్టబోయాడు

విశ్వం చేయి వెనక్కి తీసుకొని, మీ వద్దే వుంచండి. నాకు మార్కెట్లో పనివుంది. ఈ వస్తువు జేబునేసుకొని తిరుగుతే ఎవరైనా




Santhi Diamonds

Prop: B. K. N. Kannan & B. K. Rajaram

37, Big Sowrastra Street,

TIRUCHIRAPALLI - 620 008.

★

మేము అత్యుత్తమమైన టెర్లీన్ స్టార్ డబుల్ కటింగ్,


సాంతిస్టార్ కమలములు మీ నగలకు అతి ప్రకాశాన్ని చ్చేరీతిగా

తయారిస్తున్నాము.

రసాయనిక వజ్రాలను తయారించుటలో

మాదొక ప్రత్యేకత.

## 'ఎస్' బీడీల ఎగుమతి




కెనడా, స్విట్జర్ లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు, మెస్సర్సు, ఎ. హబీబిర్ రహమాన్ అండ్ సన్సు, గుడియాత్తంవారు ఉత్పత్తి చేయు 'ఎస్' బీడీలు ఎగుమతి అవుతున్నాయి. అంతేకాదు, అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనమునకు పెట్టారు. జర్మనీ (లిప్‌జిగ్ ఫైర్) స్వీడన్ బెల్జియం, సింగపూర్ మున్నగు దేశాలలోనే కాక, అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాలలోకూడా వీటిని ప్రవేశ పెట్టారు 'ఎస్' బీడీలకు వారు తయారుచేసిన 20 శాల్తీలు గల సిగరెట్ పెట్టెవంటి పాకెట్లో కొత్త రూపు, అందచందాలుకూడా ఏర్పడ్డాయి.

ఆద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని 'ఎస్' బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదను నమ్మిక ఏర్పడ్డది. ప్రాచ్య ప్రాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.


కొట్టేయవచ్చు! అని అన్నాడు.

ఫర్వాలేదయ్యా జాగ్రతగా ఉంటే ఏంవీ కాదు.

పైకి ఆ మాట అన్నాడే కాని వేంకటేశకు మాత్రం ఆ వస్తువు యివ్వడానికి సుతారామూ యిష్టంలేదు. తరువాత షరాబువద్దకు వెళ్ళి గీటు పెట్టించి వస్తువు మీద తనకున్న అనుమానం నివృత్తి చేసుకోవాలనే వుంది తనకు.

విశ్వం కుర్చీనుంచి లేచి, మీమీద నాకు నమ్మకం వుంది. ధర్మాత్ములు! మిమ్మల్ని అనుమానిస్తే నాకు పుట్టగతులుండవ్. బజారు పని చూసుకొని సాయంత్రానికల్లా వస్తాను అని అక్కడ వుండకుండా రోడ్ మీదకు వచ్చేశాడు.

ఆ తరువాత వేంకటేశం చైన్‌ను చిన్న కవర్లో పెట్టి కవరు జేబువేసుకొని బయలుదేరేడు. త్రోవలో తనకు తెలిసున్న షరాబువద్ద ఆగి చైన్ చూపించాడు. షరాబు పసిడి బంగారం అని సర్టిఫై చేశాడు. వేంకటేశం మనస్సు తేలిక పడింది.

సాయంత్రం అయిదింటికే వేంకటేశం యింటికి చేరుకొన్నాడు. గడపలో కుర్చీ వేసుకొని విశ్వం కోసం ఎదురు చూడసాగాడు. అతనెంతకీ రాలేదు. రాత్రి పదివరకు చూసిన వేంకటేశం విశ్వం ఆ రోజుకి మరిరాడు అని నిర్ణయించుకొన్నాడు.

తెల్లారయింది ఎనిమిది గంటల సమయాన వేంకటేశ యింటిముందు ఒకరిక్షా ఆగింది. ఆ రిక్షాలోంచి విశ్వం ఒక్క వుదుటన గెంతేడు. ఆదరాబాదరాగా గడపలోకి వచ్చి కుర్చీలో కూర్చొని వున్న వేంకటేశంకు నమస్కార

కొంత తొందరలో, సార్‌ఫర్ అడ్జస్టుగ నిన్న సాయంత్రం యింటికి వెళ్ళవలసి వచ్చింది. అందుకే రాలేకపోయాను. నన్ను క్షమించండి! ఒక్కింత సిగ్గుగా మళ్ళీ అందుకొన్నాడు. సింహాచలం సేంపిల్ కోసం యీ చింతపండు తెమ్మన్నాడండి ఇదిగోండి, అని చేతి సంచీని అందించాడు.

చేతిసంచీ అందుకొని వెంకటేశం లోపలికి వెళ్ళాడు. కరెన్సీనోట్ల కట్టతో బయటకు వచ్చి ఇదిగో అబ్బీ నీ పేరేమిటో చెప్పు ప్రోనోటు వ్రాసి నీ చేత సంతకం చేయించాలి నోట్లకట్టను అందీయబోయాడు.

సార్, ఐదొందలు అడ్జస్ట్ చేస్తామనే పెద్ద మనుష్యులు అడ్జస్ట్ చేయలేక పోయారు దయ చేసి రెండువేలు రూపాయలున్నా మీరే అడ్జస్ట్ చేయండి, మీ మేలు యీ జన్మలో మరవను. మీకు నేను వుంచిన వస్తువు తక్కువది గాదు. నాలుగు తులాల పసిడి ముద్ద విశ్వం ప్రాధేయపడుతూ సాగాడు. అతని మాటల్లో పూర్తిగా దైన్యం చోటు చేసుకొంది.

వెంకటేశం డైలమాలో పడ్డాడు. కాసేపు ఆలోచించిన మీదట అతడు. 'అబ్బీ' యీ పద్దెనిమివందలు తప్పించి నావద్దేమీ లేదు. అంత అవసరమయితే నీ వస్తువు నువ్వు తీసుకుపోయి మరొకరి దగ్గర రెండువేలు అడ్జస్టు అవుతాయేమో ప్రయత్నించు అని అన్నాడు.


అంతమాట అనొద్దు స్వామి! మీరు తలచు కొంటే ఆ అయిదు వందలు కరువా దయతల చండి.

విశ్వం వేంకటేశు కాళ్ళా వేళ్ళా పడుతున్నాడు.

అబ్బీ : ఇంతలా నువ్వు ప్రాధేయపడనక్కర

(5)

There is Joy
Where there is!!




JOTHI
Engineering Works
Industrial Estate
MADURAI-625 007

--ATHMAS

మన్నికకు, అహ్లాదానికి...
పంజు టెక్స్ వారి
* మాస్టర్ * ఫాంటెక్స్
ఫైన్ బనియన్లనే వాడండి.
ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్ పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

లేదు. డబ్బు వుంటే యిచ్చి వేద్దునుగదా అని వేంకటేసు యింట్లోకి వెళ్ళి వస్తువు తెచ్చి విశ్వాం చేతిన పెట్టి, మరేమీ అనుకోవద్దు మరొకరి దగ్గర ప్రయత్నించు పూర్తిగా రెండు వేలు ఒకరి దగ్గరే దొరక వచ్చుగదా! అని అన్నాడు.

విశ్వాం వస్తువును జేబు నేసుకొని, మీరన్నట్టు ప్రయత్నిస్తాను. ఎక్కడా దొరక్క పోతే మాత్రం మళ్ళీ మీ వద్దకే వస్తాను. రేపటికైనా సర్దుబాటు చేసి మా కుటుంబాన్ని వుద్దరించండి అని వెంకటేసునుండి సెలవు తీసుకొన్నాడు.

వెళ్ళిన రెండు నిముషాలకే విశ్వాం ఒక నడి వయసుగల స్త్రీతో కలసి వేంకటేసు ఇంటికి వచ్చాడు.

వేంకటేసు చాల ఆశ్చర్యపడ్డాడు. ఏఁవ యిందేఁవిటి? అని ప్రశ్నించాడు.

అయిదొందలు యిస్తామనే మనిషి అడ్వాన్సు చేసేసట బాబూ, ఈమె నా భార్య. ఇప్పుడే మెటాడోర్‌లో యిక్కడకు వచ్చింది. డబ్బు కోసం ఎంత తంటాలు పడుతున్నానేమో అనే గాభరాతో వచ్చింది బాబూ, మీరు యిస్తానన్న పది హేను వందలు యిచ్చేయండి. సరిపోతోంది డబ్బు. భగవంతుడు మా దొడ్డవాడు. ఇబ్బందుల నుండి గట్టెక్కించాడు అని జేబులో వుంచిన గొలుసు వెంకటేసు చేతిలో పెట్టేడు. వేంకటేసు పొట్లాం విప్పి గొలుసును చూసి విశ్వాం చేత ప్రోనోట్‌లాంటిది రాయించి పది హేను వందలు రూపాయలు యిచ్చేసాడు. విశ్వాం ఆ డబ్బు అందుకొని చాల చాల కృతజ్ఞతలు వేంకటేసుకు చెప్పుకొని సెలవు తీసుకొన్నాడు భార్యాసహితంగా.

పదిరోజులు గడిచాయి. ఒకరోజున బజార్లో సింహాచలం కనిపించేడు వెంకటేసుకి. సైకిల్ ఆపి సింహాచలంతో కాస్సేపు మాట్లాడేడు. సింహాచలం మాటలు వినేక వేంకటేసుకి కళ్ళు బైర్లు క్రమ్మేయి. సింహాచలం సేపిల్ చింత పండు పంపడంకూడా వట్టిదే అని తేలింది. క్షణం కూడా అక్కడ నిల్చోలేడు. గబగబా యింటిని చేరుకొన్నాడు. గొలుసు పట్టుకొని షరాబు దగ్గరకు పరుగెత్తేడు. గొలుసు పరీక్షించి నకిలీ బంగారమని అతడు తేల్చేడు.

వేంకటేసుకి పట్టపగలు నక్షత్రాలు కనిపించాయి. అతని మెదడేమీ పని చేయలేదు. కళ్ళు ఎటు తెరిచినా మూసినా పది హేను వందల రూపాయల నోట్లు కనపడ సాగాయి. సులభంగా దగాపడ్డా నని మాత్రం లీలగా గ్రహించ గలిగాడు, విశ్వాన్ని కసిదీరా తిట్టేడు, శాపనార్థాలు కూడా పెట్టసాగేడు.

పాపం వేంకటేసు తనకానాడు కంటబడని రెండు నిముషాల్లో అసలు వస్తువు నకిలీ అయిందని గ్రహించుకోలేక పోయాడు.